# కృపలో నిలిచియుండుట

## Standing in Grace

**పాఠ్యోద్దేశము :** విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుటయనేది దేవునితో మనకు సమాధానమును ఎలా ఇస్తుందో చూపించుట.

**లేఖనము :** రోమా 4:22-5:2.

పదనిర్వచనము (W. E. Vine నుండి):

సమాధానము (ఎయిరెనె, Eirene). ఐక్యత, ఒప్పందము, రెండు వర్గముల మధ్య సమన్వయ సంబంధము.

కృప (కరిస్, Charis). మన వాక్యభాగములో, దేవుని నుండి పొందుకొను దైవిక అనుగ్రహము వలన కలుగు ఫలితముగా కృప వచ్చునని వివరించబడి యున్నది.

నీతిమంతునిగా తీర్చుట (కిడయోసిస్, Kidaiosis). యదార్థవంతముగా చేయుట, నీతిగా పలుకు కార్యమును సూచిస్తుంది, అవమానము లేకుండుట.

గమనిక : రోమా 4:25లో "మనము నీతిమంతులముగా తీర్చబడుటకై" అను మాట, మన స్వంత నీతిగా తీర్చబడు దృష్టితో కాదని అర్థము. క్రీస్తు మరణములో మన నీతి కొరకు అవసరమగు దేవుని భాగము ప్రభావితము చేయబడినదని దాని పూర్తి అర్థము. దీనిని గూర్చియే ఆయన మృతులలో నుండి లేచెను. దయానుగ్రహము సంపూర్ణమైనదిగాను మరియు పరిపూర్ణమైనదిగాను ఉన్నది, ఆయన పునరుత్థానము నిశ్చయతతో కూడిన విషయము.

## ఉపోద్ఘాతము

విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుటయనేది నీతియనే బహుమానమును ఎలా ఇచ్చెనో గత పాఠములలో మనము నేర్చుకొన్నాము. ఈ పాఠములో ఇదే సిద్ధాంతము దేవునితో మనకు సమాధానమును ఎలా ఇస్తుందో గ్రహించెదము. అయిననూ, సమాధానము అనేది ఇరువర్గాల మధ్య ఉనికిలో ఉండే పరిస్థితి. అలాగే దేవుని యెడల మనలను సమాధానముగా ఈ సిద్ధాంతము ఎలా చేయగలదో నేర్చుకొందుము. దేవుడు అవిశ్వాసుల పట్ల ఉగ్రత కలిగియున్నాడని మనము జ్ఞాపకముంచుకొనవలెను (యోహాను 3:36). సత్యాన్ని అడ్డగించు వారి మీద ఆయన ఉగ్రత నిలిచియుంటుంది మరియు క్రియా న్యాయమును బట్టి నీతిమంతునిగా తీర్చబడుటకు వెదకు వారి మీదను ఆయన ఉగ్రత ఉంటుంది (రోమా 1:18 4:15). దేవునితో సమాధానమును ఆనందించగల ప్రజల గుంపు ఒకటిని దేవుని ఉగ్రత విడిచిపెడుతుంది. వారే విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడినవారు.

## పాఠము

*ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునైయున్నది. ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు. ఏ మాత్రమును లోబడనేరదు. కాగా శరీర స్వభావము గలవారు దేవుని సంతోషపరచనేరరు.* రోమా 8:6-8

శరీరములో మాత్రమే కాక మనస్సులోను శారీరకముగా ఉండు వ్యక్తి శారీరకమైనవి పొందునని చెప్పు వివరణ ఇది. అతడు శారీరకమైనవాడు. లోకముతో స్నేహము చేయగోరి లోకము యొక్క ఖ్యాతిని సంపాదించుటకు వెదకు వారందరూ దేవునికి ఒక శత్రువుగా ఉండు స్థితిలో తమ్మును తాము కనుగొందురు (యాకోబు 4:4). ఇక్కడ మనకొక సందేహమేర్పడుతుంది. దేవుడు నీతిమంతుడు మరియు స్వభావరీత్యా పాపము యెడల ఆయన ఉగ్రుడైయున్నాడు. మానవుడు మంచి చెడుల తెలివితో పాపిగా ఉండుటను అడ్డుకొనలేడు. ప్రతిఫలముగా వచ్చు పరిస్థితి ఏమిటంటే దేవుని ఉగ్రత మానవునిపై ఉంటుంది. మరియు ప్రజలు మనందరి సృష్టికర్తయైన దేవుని యెడల శత్రువులైయుంటారు.

సమాధానము అనునది రెండు వర్గముల మధ్య సమన్వయ సంబంధమై యుండగా, మన నుండి దేవుని కోపమును మరియు దేవుని యెడల మన శత్రుత్వములను ఆపివేయగలుగు మరొకటి మనకు అవసరమైయున్నది. ఆ మరొకటి విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుటయైయున్నది. ఈ సిద్ధాంతమును గ్రహించుటకు గత నాలుగు పాఠములను మనము తప్పక పునఃసమీక్ష చేయవలెను. మానవుని కొరకు దేవుని ప్రణాళికను నిరర్థకము చేయు పరిస్థితి ఏదైనా జరుగునప్పుడు లేదా క్రొత్త నిబంధనను నెరవేర్చుటను అడ్డుకొను సందర్భము ఏర్పడినప్పుడు, పరిష్కారకృతము కాని సమస్యను తీసివేయుటకు బైబిలు గ్రంథములో పరిశుద్ధాత్మ ఒక సిద్ధాంతమును బయలుపరచును. అంటే ప్రజలు తమను తాము సరిచేసుకొను శక్తిని కలిగియుండలేదు. దేవుడు సరిచేయవలసిన అవసరత లేదు గాని సహవాస సమస్యలను సరిచేయడానికి మానవుని శక్తి కొరతగా ఉన్నందున ఆయన పరిష్కార ములను తప్పక ఇవ్వవలెను. విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుట అను సిద్ధాంతమును బట్టి దేవుడు నమ్మకస్తులైన క్రైస్తవులను నీతిమంతులుగా ఎంచును; ప్రతిఫలంగా, ఆయన ఉగ్రత తొలగించబడుతుంది. మానవుడు ఇప్పుడు దేవుని మనస్సులో నీతిమంతుడు; కాబట్టి, దేవుడు మానవునితో సమాధానపరుడై యున్నాడు.

*కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము.* రోమా 5:1

క్రైస్తవ విశ్వాసులమైన మనము దేవుని యెడల శత్రువులము కాదు ఎందుకంటే మనం విశ్వాస న్యాయమును బట్టి జీవిస్తాము. మనం మన బలహీనతలను చూడ గలము. మరియు అదే సమయములో అపరాధము లేకుండా లేదా దేవుని ఉగ్రత లేకుండా దేవుని నీతిని కూడా చూడగలము. ప్రజలు తమకు అవమానమును కలిగించు వారి పట్ల కోపము కలిగియుంటారు. మనము మన వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకోవడం, గుణము మరియు దుర్నీతి ప్రవర్తనను సరిచేసుకోవడమును గూర్చి పని చేయు చున్నప్పుడు మనకు వ్యతిరేకముగా బలహీనత పాపములను దేవుడు లెక్కించుట లేదని క్రైస్తవులు గ్రహించును. మనము దేవుని క్రొత్త నిబంధనను సమాధానములో అంగీకరించగలము. కాబట్టి, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుచూ, దేవుని సన్నిధిలో క్రైస్తవులు సౌలభ్యముగా ఉండగలరు, మరియు దేవుడు మానవాళిని తన బిడ్డలుగా అంగీకరిస్తాడు. ఇరువర్గాలు ఒకరినొకరి సన్నిధిలో సమాధానముగా ఉన్నాయి గనుక సమాధానము ఉన్నది.

విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుట అనే సిద్ధాంతమును కలిగి యుండని వ్యక్తి దేవునితో సమాధానాన్ని ఆనందించలేడు. ఒక వ్యక్తికి దేవునికి మధ్య సమాధానము లేకపోతే, మానవాళి కొరకైన దేవుని ప్రణాళిక అంతయు పాడవుతుంది. సమాధానము కొరకైన అవసరత అనేది మానవాళికి ఒక స్వాభావిక అవసరతయై యున్నది. సమాధానములేని శిశువుతో సగం రాత్రి మెట్లు ఎక్కి దిగిన తర్వాత చిన్న బిడ్డ యొక్క తల్లిదండ్రులు దీనిని ఒప్పుకొంటారు.

"క్రీస్తునందు" నమ్మకస్తులైన క్రైస్తవులు ఆనందించు చాలా కృపలలో సమాధానము కేవలం ఒక్కటి మాత్రమే. ఈ కృపలోనికి మనం ప్రవేశించడానికున్న మార్గం కేవలం యేసునందు విశ్వాసం మాత్రమే. మరియు ఈ కృపలో విశ్వాసము ద్వారా మాత్రమే నిలిచియున్నాము (రోమా 5:1, 2). యేసుక్రీస్తు ద్వారా మనకు కలిగిన కృపలన్నిటి కొరకు ఉన్న కారణమును మరచిపోవుటకు మనల్ని మనము తప్పక అనుమతించరాదు. ఇది ఒక సులభమైన వృత్తాంతము. మన యవ్వనములో మనము దేవునితో ఉంటిమి; మన కౌమారపుదశలో పాపమును బట్టి మనము దేవుని నుండి వేరు చేయబడితిమి. దేవుడు మనలను ఆయనయొద్దకు తిరిగి వెనక్కి వెళ్ళాలని కోరుచున్నాడు. మరియు మనలో కొంతమంది తిరిగి మరలా దేవుని దగ్గరకు వెళ్ళాలని కోరుతున్నారు. ఇది అంతయు యేసు యొక్క పరిశుద్ధ జీవితమును మరియు త్యాగపూరితమైన మరణమును బట్టి సాధ్యపడినది.

మన వాక్య భాగములో 25వ వచనమును దయచేసి గమనించుము. మన అతిక్రమములను బట్టి యేసు మరణించెను. మన పాపములు యేసును సిలువనొద్దకు పంపించెను (2 కొరింథీ. 5:21). ఆయన తన శరీర జీవితములో పాపము లేకుండా జీవించినందున మన కోసం చనిపోవుటకు అవకాశము ఇవ్వబడటానికి ఆయన అర్హత పొందెను. మనకోసం చనిపోవుటను బట్టి యేసును ప్రేమిస్తున్నాం. మెల్కీసెదెకు క్రమము చొప్పున తన యాజకత్వమును స్థాపించుటకై దేవుడు సమాధినుండి యేసును లేపెను గనుక మనం ఆయనను ప్రేమిస్తున్నాము. ఈ నమ్మకమును బట్టియే, దేవుడు మనలను నీతిమంతులనుగా ఎంచెను (24వచనం).

మన అతిక్రమముల నిమిత్తము యేసు చనిపోవుట చాలదు; అంటే మనము విశ్వాసము చేత నడవని సమయములో మనము చేసిన పాపముల నిమిత్తము అది చాలదు. మనము ఈ శరీరములో ఉండునంత కాలము క్రైస్తవులమైన మనకు సహాయము అవసరమైయున్నది. 25వ వచనములో ఉన్న చివరిభాగమును జాగ్రత్తగా పరిశీలించుదుము. "మనలను నీతిమంతులనుగా తీర్చుటకై (యేసు) లేపబడెను". మనయతిక్రమమును బట్టి యేసు సిలువపై మరణించెను. ఆయన మరణము తరువాత, భూమి మీద శరీరములో యేసు పని సంపూర్తియాయెను. ఆయన భూమి మీద ఉండగా చాలా విధములుగా దేవుని ప్రజలకు యేసు లాభము చేకూర్చలేదు. అని చెప్పుట కాదు. యేసు జీవితము యొక్క అర్థాన్ని లోకానికి చూపించాడు.

అయిననూ, యేసు సమాధాన కర్తగా మరియు రక్షణ కర్తగా పరలోకమునకు తిరిగి వెళ్ళినపుడు క్రొత్తవిధానములో ఆయన పని ప్రారంభించుటకు సిద్ధముగా ఉండెను (అపొ. కార్య. 5:31). మనము నీతిమంతులుగా తీర్చబడు నిమిత్తము ఆయనను మృతులలో నుండి లేపినది దేవుని శక్తియే అని మనము మార్చిపోకూడదు. భూమి మీద యేసు యొక్క పాపరహిత జీవితమును బట్టి దేవుడు న్యాయవంతుడై యున్నాడు. ఈ లోకములో "క్రొత్తయుగము"ను ప్రవేశపెట్టుటను బట్టి కూడా దేవుడు న్యాయవంతుడైయున్నాడు. యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమునకు పూర్వము "క్రీస్తునందు"అనునది లేనేలేదు. జీవించుటకు ఒకే ఒక సాధ్యమగు యుగము ఉండినది, అది ప్రపంచ రాజ్యంలో "ఆదామునందు" అనునది. మరణము తరువాత జీవితమును గూర్చి క్రైస్తవులు ఎక్కువగా తలంచునదే యేసు క్రీస్తు యొక్క పనిచేసే పునరుత్థానము. ఈలోకములో సమస్తమును క్రొత్తదిగా చేయబడినదే మనము కలిగియున్నాము. యేసుక్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వమును మనము కలిగి యున్నాము (హెబ్రీ. 4:14-16). పౌలు కొరింథీయులకు వ్రాసిన తన పత్రికలో అతడు చెప్పుచున్న మాటలు వినుము:

> *కావున ఇక మీదట మేము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగము, మేము క్రీస్తును శరీరరీతిగా ఎరిగియుండినను ఇకమీదట ఆయనను ఆలాగు ఎరుగము. కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను.* — *2 కొరింథీ. 5:16,17.*

ఒకవేళ అది విశ్వాస న్యాయమును బట్టి సాధ్యమైన "క్రీస్తునందు" అని దాని కొరకు కానట్లయితే మన జీవితములను వృద్ధి చేసుకొనుటలో మన స్థిరమైన నడిపింపుగా దేవుని నీతిని క్రైస్తవులైన మనం కలిగియుండలేము. మనము నీతిమంతులముగా తీర్చబడుటకై క్రొత్త

యుగమునకు సమాధి నుండి హెచ్చించి అక్కడ నుండి యేసు యొక్క పునరుత్థానములో తన శక్తిని కనుపరచినందుకు దేవుడ్ని స్తుతించుటకు జ్ఞాపక ముంచుకొనవలెను.

ఈ అంత్యదినములలో మరియు ఈ క్రొత్త యుగములో ఏమి జరుగుచున్నది? మనము దేవునితో సమాధానమును కలిగియున్నాము. సంఘములో నమ్మకస్తులయిన సభ్యులపైన దయానుగ్రహములను కురిపించుటకు దేవునివలె మరియు యేసువలె వృద్ధియగుటకు ప్రతిమనుష్యుడ్ని సమాధానము అనుమతించును. ఇది క్రైస్తవులు ఒక క్రొత్త దర్శనమును గ్రహించుటకు అనుమతించును. ఇది "దేవుని మహిమను గూర్చిన నిరీక్షణ" (రోమా 5:2). పరిపక్వత కలిగిన మనస్సుతో మరియు మనస్సాక్షితో మంచి చెడుల తెలివిని సాధకము చేసిన తరువాత కూడా దేవునితో సమాధానమును కలిగి యుండుట ఎట్లు సాధ్యమో "ఆదాములో, క్రీస్తునందు"న్న ప్రజలు చూడగలరు (రోమా 2:14,15). "క్రీస్తునందు" దేవునితో సమాధానకరమైన ఈ సహవాసముతో వారు దేవుని మహిమలో పాలు పంచుకొనుటను కూడా చూడగలరు."క్రీస్తువలె" అను వ్యక్తిత్వము యొక్క అభివృద్ధిలో ఈ దర్శనము పటిష్టమైన శక్తిగా మారును. దేవుడు ఊహయనే వరముతో మానవుడ్ని సృజించాడు; లేదంటే, మన రేపటిని మనం చూడలేము. మనం నిరీక్షంచలేము. నిరీక్షణ అనేది విశ్వాసము యొక్క నిర్వచనంలో ఒక భాగము (హెబ్రీ. 11:1). దీనిని గూర్చి తరువాత పాఠములో మరింత వివరముగా చర్చించుకొందుము.

ఒక్కసారి ఆలోచించుము, క్రైస్తవులమైన మనమందరము మన క్రొత్తజన్మకు ముందు దేవుని ఉగ్రత క్రింద ఉన్నాము. కాని నీతిమంతులుగా తీర్చబడుటను గూర్చి దేవునితో సమాధానమును మనము కలిగియున్నాము. ఈ క్రొత్త దర్శనము దేని నుండి క్రొత్త సమాధానమును పొందవలెనో దానిని గూర్చి మంచి దృష్టి కలిగించు విషయమును తెలియజేస్తుంది (ఎఫెసీ. 4:3). యేసు క్రీస్తుతో కుమారుని వలె నిత్యత్వము నందు దేవుని మహిమలో పంచుకొనుటకు మనము ఇప్పుడు నిరీక్షణ కలిగియుండగలము (రోమా 8:25). మనము నిలిచియున్న ఈ కృప కొరకై దేవునికి స్తుతి చెల్లించెదము!.

## చర్చ కోసం ప్రశ్నలు

1 దేవునికి మానవునికి మధ్య సమాధానపరచు సిద్ధాంతమును వివరించుము.

2 "ఆదామునందు" పరిపక్వత కలిగిన మానవునిపై దేవుని ఉగ్రత ఎందుకు ఉన్నది?

3 క్రీస్తు వెలుపల ఉన్న మానవుడు దేవుని పట్ల ఎందుకని శత్రుత్వము కలిగి యున్నాడు?

4 దేవునితో సమాధానమును అనుభవించు ప్రజల వర్గము ఎవరు?

5 శారీరక మానవుడ్ని వివరించుము?

6 దేవుడు మరియు క్రైస్తవులు మధ్యలో సమాధానమును తెచ్చుటకు మొదటి ప్రశ్నలో ఉన్న సిద్ధాంతమును ఎలా పనిచేయును?

7 క్రైస్తవులైన మనము నిలిచియున్న ఈ కృపలోనికి మనము ప్రవేశమును ఎలా పొందాము?

8 "క్రీస్తునందు"ఉన్న కృపలన్నిటి కొరకు కారణము ఏమిటి?

9 రోమా 4:25 లో వున్న రెండు సిద్ధాంతములను తెల్పుము?

10 మన అతిక్రమముల నిమిత్తమై యేసు చనిపోయిన తరువాత మన కొరకు దేవుడు ఎలా న్యాయవంతుడైనాడు?

11 ఈ లోకములో జీవించుచుండగా క్రైస్తవులకు యేసు పునరాత్థానము అంటే అర్థము ఏమిటి?

12 దేవునితో సమాధానమును కలిగియుండు ఫలితముగా "విశ్వాస ప్రజలు" పొందు క్రొత్త దర్శనము ఏమిటి?